प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

आज़ादी का अमृत महोत्सव

October 19,2023

# ఘటాల్ పీపుల్స్ సహకార బ్యాంక్ లిమిటెడ్, పశ్చిమ బెంగాల్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు

'ఋణ సమాచార సంస్థల సభ్యత్వం (CICs)', 'ఎక్స్పోజర్ నిబంధనలు మరియు చట్టబద్ధమైన/ఇతర పరిమితులు-UCBs' మరియు 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ –(మీ ఖాతాదారును తెలుసుకోండి (KYC)) మార్గనిర్దేశాలు, 2016' కి సంబంధించి ఆర్బీఐ రూపొందించిన నిర్దిష్ట నిబంధనలను అనుసరించకపోవడం మరియు 'డిపాజిటర్ శిక్షణ మరియు అవగాహన నిధి పథకం, 2014 –బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 సెక్షన్ 26A - కార్యాచరణ మార్గదర్శకాలు' సంబంధించి బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (BR Act) సెక్షన్ 26-A ఉల్లంఘనకు మరియు సెక్షన్ 25 (1) (iii) ఋణ సమాచార సంస్థల (నియంత్రణ) యాక్ట్, 2005లోని సెక్షన్ 23 (4)తో కలిపి రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A (1)(c) తో పాటు 46 (4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా సెప్టెంబర్ 21, 2023 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా ఘటాల్ పీపుల్స్ సహకార బ్యాంక్ లిమిటెడ్, పశ్చిమ బెంగాల్ (బ్యాంక్) వారి పై ₹1.5 లక్షలు (ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి లావాదేవిలతో గానీ, ఒప్పందాల చెల్లుబాటు విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం:**

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బిఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ పరిశీలనలో భాగంగా తనిఖీ నివేదిక, రిస్క్ అంచనా నివేదిక మరియు దానికి సంబంధించిన అన్ని ప్రత్యుత్తరాల సమగ్ర పరిశీలన ద్వారా వెల్లడైన అంశాలు (i) CIC లకు ఋణ సమాచారాన్ని అందించడంలో విఫలమైంది, (ii) ఇంటర్-బ్యాంక్ కౌంటర్ పార్టీ ఎక్స్పోజర్ పరిమితి ఉల్లంఘన, (iii) ఖాతాల రిస్క్ వర్గీకరణ యొక్క క్రమానుగత సమీక్ష వ్యవస్థను ఏర్పాటు చేయలేదు, (iv) డిపాజిటర్ శిక్షణ మరియు అవగాహన నిధికి యోగ్యమైన మొత్తాలను బదిలీ చేయలేదు.
పై పరిశీలనల అనంతరం ఆర్బిఐ రూపొందించిన నిర్దేశాలను అనుసరించుటలో వైఫల్యం కారణంగా బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, లోగడ పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను ఆర్బిఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

**(యోగేష్ దయాళ్)**

**ముఖ్య నిర్వహణ అధికారి**

**పత్రికా విడుదల: 2023-2024/1176**